క్లుప్తంగా

విఘ్నేశ్వరుడి దయతో విఘ్నాలు తొలగాలి



భూపాలపల్లి రూరల్: నేడు (బుధవారం) వినాయక చవితి పర్వదినం సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మంగళవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా కుటుంబ సమేతంగా భక్తి శ్రద్ధలతో వినాయక చవితి నిర్వహించుకోవాలని అన్నారు. విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో విఘ్నాలు తొలిగి అన్నింటా శుభం చేకూరాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ప్రతి ఇంటిలో మట్టి గణపతిని పూజించాలని తెలిపారు.

దరఖాస్తు గడువు పెంపు

కాటారం: మండల కేంద్రంలోని ఐటీఐ, నూతనంగా ప్రవేశ పెట్టిన ఏటీసీ కోర్సుల్లో ప్రవేశం కోసం దరఖాస్తు గడువు ఈ నెల 30 వరకు పొడిగించినట్లు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ గోలి తిరుపతి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్‌సీవీటీ ప్యాట్రన్‌లో ఫిట్టర్ విభాగంలో 2 సీట్లు, ఏటీసీలో ఇండస్ట్రియల్ రోబొటిక్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ ట్రేడ్స్‌లో 14 సీట్లు, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్ 01 సీటు, సీఎన్‌సీ మెషినింగ్ టెక్నీషియన్ 15 సీట్లు, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్ 10 సీట్లు, విర్చువల్ ఎనాలసిస్ అండ్ డిజైనర్ 18 సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 30లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

దరఖాస్తు చేసుకోవాలి

పలిమెల: జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హత ఉన్న వారు ఈనెల 30వ వరకు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని తహసీల్దార్ అనిల్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి కుటుంబ పెద్ద సహజ లేదా ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి ఈ పథకం ద్వారా రూ.20 వేలు నగదు అందుతుందన్నారు. మృతి చెందిన రెండు సంవత్సరాలలోపు కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అంతోద్యయ అన్న బీమ యోజన, జన శ్రీ బీమయోజన కింద లబ్ధిపొందిన వారు ఈ పథకానికి అర్హులు కాదని పేర్కొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

టేకుమట్ల: మండలంలోని అన్ని గ్రామాల్లో గణపతి నవరాత్రోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతి మండపాల వద్ద కమిటీ సభ్యులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఎస్సై దాసరి సుధాకర్ సూచించారు. మంగళవారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాలను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండపాల వద్ద కమిటీ సభ్యులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డీజే సౌండ్‌తో ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు ఉంటాయని సూచించారు.

'యూరియా పంపిణీలో ఇష్టారాజ్యం'

కాటారం: యూరియా పంపిణీలో పీఏసీఎస్ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు రామిల్ల రాజబాబు మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. పీఏసీఎస్ అధికారులు సామాన్య పేద రైతులకు యూరియా అవసరం ఉన్న ఒకటి, రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారని అదే వారికి కావాల్సిన వారికి, పైరవీకారులకు పెద్దపీట వేస్తూ అధిక మొత్తంలో యూరియా ఇస్తున్నారని పేర్కొన్నారు. తంబ్ మిషన్, డిజిటల్ మిషన్ పని చేయడం లేదని రైతులకు సాకులు చెపుతూ ఎలాంటి రికార్డులు నమోదు చేయకుండా అనాధికారికంగా యూరియాను పక్కదారి పట్టిస్తున్నారని తెలిపారు. రోజంతా లైన్లో నిలబడిన రైతులకు యూరియా ఇవ్వకుండా రాత్రి పూట కొంత మందికి ఇస్తున్నారని అన్నారు. ఈ విషయం జిల్లా సహకార అధికారికి ఫోన్‌లో ఫిర్యాదు చేసినట్లు రాజబాబు తెలిపారు.

పరామర్శ

రేగొండ: మండల కేంద్రానికి చెందిన కునూరు రమేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఉమేష్‌గౌడ్ పరామర్శించి, రూ.రెండు వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మైస భిక్షపతి, గండి శంకర్, సుదర్శన్ శంకర్, శేఖర్, సతీశ్, రమేష్, సురేష్, తిరుపతితో పాటు తదితరులు ఉన్నారు.

యువకుడి ఆత్మహత్య

ములుగు రూరల్: యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జిల్లాకేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. ములుగు పరిధి పాల్‌సాబ్‌పల్లి రోడ్డువైపు ఉన్న కొడిపాక ప్రశాంత్(30) అనే యువకుడు సోమవారం రాత్రి తల్లితో అప్పుల విషయం చెప్పి బాధపడ్డాడని తెలిపారు. రాత్రి భోజనం చేసి నిద్రపోయాక ప్రశాంత్ ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందాడు. తల్లి ఉదయం లేచి చూసే సరికి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

టేకుమట్ల: మట్టి వినాయకులతో కేజీబీవీ విద్యార్థులు, ఉపాధ్యాయులు



మల్హర్: మట్టి విగ్రహాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు



కాటారం: చింతకాని పాఠశాలలో..



మట్టి గణపతి విగ్రహాలనే పూజిద్దాం..

టేకుమట్ల: మట్టి వినాయకుడి విగ్రహాలనే పూజిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదామని కేజీబీవీ ఎస్ఓ నాగపూరి స్వప్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ వద్దు-మట్టి వినాయకులే ముద్దు అనే నినాదంతో విద్యార్థులతో మట్టి వినాయకుల ప్రతిమలను రూపొందించి, వారి తల్లిదండ్రులకు అందించారు. సీఆర్టీ, పీజీ సీఆర్టీలు శ్రీలత, ఉమా, శైలజ, స్వప్న, సుమతి, స్వాతి, కవిత, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, సైన్స్ ఉపాధ్యాయుడు మడక మధు , శ్రీనివాస్, వసుధప్రియ, లీలారాణిల ఆధ్వర్యంలో విద్యార్థులు మట్టి గణపతి ప్రతిమలను తయారు చేశారు. మట్టి విగ్రహాలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. మూడేళ్లుగా మట్టి ప్రతిమలు తయారు చేసి గ్రామస్తులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు సరిత, వీరేశం, సమ్మయ్య, ప్రసూనా, పూర్ణిమ, దీపికా, ఆంజనేయులు, అంజత్‌పాషా పాల్గొన్నారు.

రేగొండ: మట్టి గణపతులను పూజించడం వలన పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని కోటంచ ఆలయ ఈఓ మహేశ్ అన్నారు. కోటంచ ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఉచితంగా మట్టి గణపతులను అందజేశారు.ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ సంపత్‌రావు, పండితులు బుచ్చమాచార్యులు, శ్రీనాధచార్యులు, సిబ్బంది శ్రావణ్, సుధాకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిగోరిలో..

మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఎస్సై దివ్య మట్టి గణపతులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మట్టితో తయారు చేసిన వినాయకులనే పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను ఉపయోగించకూడదని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు మాధవీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాటారం: మండలంలోని చింతకాని జిల్లా పరిషత్ హై స్కూల్‌తో పాటు మండల కేంద్రంలోని సువిద్య హై స్కూల్‌లో ముందస్తు వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు సమీపంలోని చెరువుల నుండి మట్టిని సేకరించి స్వయంగా మట్టి గణపతులను తయారు చేశారు. గణపతికి ప్రత్యేకంగా పూజలు చేశారు. హెచ్ఎం శైలజ, ఉపాధ్యాయులు గండు రాజబాబు, సువిద్య స్కూల్ కరస్పాండెంట్ కొట్టె శ్రీశైలం, ప్రిన్సిపాల్ జ్యోతి, పాల్గొన్నారు.

మల్హర్: పర్యావరణానికి హాని చేయని మట్టి విగ్రహాలను పూజించాలని తాడిచర్ల జిల్లాపరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడు కుమారస్వామి అన్నారు. ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులతో మట్టి వినాయకులను తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వర్ణలత, జయభాస్కర్, జగన్ నాయక్, శివలింగం, పూర్ణచందర్, వెంకటేశ్వర్లు, రాజేందర్ పాల్గొన్నారు.

కొర్కిశాల మోడల్‌స్కూల్‌లో..

మొగుళ్లపల్లి: మండలంలోని కొర్కిశాల మోడల్‌స్కూల్‌లో ముందస్తు వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేసి ప్రతిష్ఠించారు. ఈ వేడుకలో భాగంగా విద్యార్థులు భక్తిశ్రద్ధలతో వినాయక చవితి విశిష్టతను వివరిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ తాళ్లపెల్లి రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల: ఉన్నత పాఠశాలలో మట్టి గణపతి విగ్రహాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు



రేగొండ: మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న ఈఓ మహేశ్



రేగొండ: విద్యార్థులకు మట్టి వినాయకులను అందజేస్తున్న ఎస్సై దివ్య

పర్యావరణాన్ని పరిరక్షించాలి

చిట్యాల: మట్టి విగ్రహాలను తయారు చేసి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎంఈఓ కోడెపాక రఘుపతి అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు మట్టితో వినాయకుల విగ్రహాలను తయారు చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్టితో చేసిన విగ్రహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు రాజమౌళి, సరళదేవి, నీలిమారెడ్డి విజయలక్ష్మీ, కల్పన, బుర్ర సదయ్య, సూదం సాంబమూర్తి, మౌనిక, ఉస్మాన్ అలీ, శ్రీనివాస్, శంకర్, బుజ్జమ్మ పాల్గొన్నారు.

రైజింగ్‌సన్ పాఠశాలలో..

మండలంలోని చల్లగరిగ రైజింగ్‌సన్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఆకుల రమేష్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను తయారుచేశారు. అలాగే తమల పాకులతో ఓ తెల్లని అట్టకాగితంపై వినాయకున్ని తయారు చేశారు.



మొగుళ్లపల్లి: మోడల్ స్కూల్‌లో..



కాటారం: సువిద్య హైస్కూల్‌లో ..



మహదేవపూర్‌లో..



చిట్యాల: రైజింగ్‌సన్ పాఠశాలలో..

విద్యార్థులకు వైద్యపరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

కాటారం: మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం మండల వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించి విద్యార్థినీలకు వైద్య పరీక్షలు చేశారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతపై వైద్యాధికారి మౌనిక అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య ల్గొన్నారు.

పెద్దకోమటిపల్లిలో..



పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

మొగుళ్లపల్లి: మండలంలోని పెద్దకోమటిపల్లిలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్ సరళ ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. 55 మందికి వైద్య పరీక్షలు చేసి ఒకరికి రక్త నమూనా ల్యాబ్‌కు పంపినట్లు ఆమె తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్, భిక్షపతి, రజిత పాల్గొన్నారు.

బ్లడ్ గ్రూప్ నిర్ధారణ పరీక్షలు



బ్లడ్ గ్రూప్ టెస్ట్ నిర్వహిస్తున్న మధు

కాటారం: మండలంలోని ఒడిపిలవంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం పాఠశాల జీవశాస్త్రం ఉపాధ్యాయుడు డాక్టర్ కె.మధు బ్లడ్ గ్రూప్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. తొమ్మిదో తరగతి జీవశాస్త్రం పాఠ్యపుస్తకంలో బ్లడ్ గ్రూప్ నిర్ధారణపై ప్రయోగాత్మక పాఠ్యాంశం ఉండటంతో ఉపాధ్యాయుడు మధు స్వయంగా విద్యార్థులు, ఉపాధ్యాయులకు రక్త పరీక్షలు నిర్వహించి బ్లడ్ గ్రూప్‌ను చెప్పారు. పాఠశాలకు పంపిణీ చేసిన సైన్స్ పరికరాల్లో బ్లడ్ గ్రూప్ నిర్ధారించే సిరములు ఉండటంతో బ్లడ్ గ్రూప్ నిర్ధారించడం సాధ్యమైందని పాఠశాల హెచ్ఎం వంగ లక్ష్మయ్య పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు డాక్టర్ మధును హెచ్ఎం, ఉపాధ్యాయులు తోకల లక్ష్మయ్య, సిరిపురం సతీశ్, నల్లగొండ సురేశ్, లావుడ్య సంపత్ అభినందించారు.

టీఎల్ఎంతో విద్యార్థుల్లో సృజనాత్మకత



రేగొండ: బోధనోపకరణాల గురించి వివరిస్తున్న ఉపాధ్యాయురాలు



చిట్యాల: టీఎల్ఎం మేళాను ప్రారంభిస్తున్న ఎంఈఓ రఘుపతి

రేగొండ: టీఎల్ఎం విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తుందని మండల విద్యాధికారి ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పాఠశాలలో 1 నుంచి 5వ తరగతులకు సంబంధించిన మండల స్థాయి టీఎల్ఎం (టీచర్ లర్నింగ్ మెటీరీయల్) మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోధనలో వినూత్న పద్ధతులు పాటిస్తూ, పాఠ్యాంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా చూపించడం కోసం టీఎల్ఎం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి, లక్ష్మీ, అనిత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: ఉపాధ్యాయులు విద్యార్థుల్లో సృజనాత్మకతను తీసుకురావాలని ఎంఈఓ కోడెపాక రఘుపతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టీచర్స్ లర్నింగ్ మేటిరియల్(టీఎల్ఎం) మేళా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ టీఎల్ఎం ఉపయోగించడం మూలంగా బోధన సులభతరమై విద్యార్థి త్వరగా నేర్చుకోవాడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నేర్పడంలో సృజనాత్మకతను చూపాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు రాజమౌళి, సుజాత, నీలీమారెడ్డి, శంకర్ , సరళదేవి, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

- సీఐ మల్లేశ్

చిట్యాల: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సీఐ మల్లేశ్, ఎంపీడీఓ జయశ్రీ నిర్వాహకులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌ను వారు తనిఖీ చేశారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. అలాగే హాస్టల్‌లోని వంట గదిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రామకృష్ణ, పంచాయితీ కార్యదర్శి రవికుమార్ ఉన్నారు.



చిట్యాల: మాట్లాడుతున్న సీఐ మల్లేశ్

విద్యార్థులపై నిత్యం అప్రమత్తంగా ఉండాలి

టేకుమట్ల: విద్యార్థులపై నిత్యం అప్రమత్తంగా ఉంటూ, నాణ్యమైన విద్యా, భోజనం అందించాలని ఎంపీడీఓ అనిత, ఎస్సై సుధాకర్, ఎంపీఓ సురేస్ కస్తూర్బా బాలికా విద్యాలయ ఎస్ఓ స్వప్నకు సూచించారు. మంగళవారం కేజీబీవీని సంయుక్తంగా వారు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, వంట సామాను, కూరగాయాలను పరిశీలించారు. అనంతరం ప్రత్యేకంగా విద్యార్థులతో కలిసి పాఠశాల పరిస్థితిపై ఆరా తీశారు. విద్యార్థులపై పూర్తి స్థాయిలో ప్రతీ ఉపాధ్యాయులు బాధ్యతయుతంగా ఉండాలని సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గోవిందరావుపేట: మండలంలోని చల్వాయి, బుస్సాపూర్, గోవిందరావుపేట, గాంధీనగర్, పస్రా, లక్నవరం గ్రామాలకు చెందిన పలువురికి మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్స చేసుకున్న వారికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ చెక్కులను అందజేశారు.

వాజేడు: కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. పేరూరు గ్రామానికి చెందిన ఎస్‌కే నసీమా, చెరుకూరుకు చెందిన కాకర్ల పూడి లావణ్య, మొరుమూరుకు చెందిన బోదెబోయిన చంద్రశేఖర్ , రాంపురం గ్రామానికి చెందిన ఇస్తారికి చెక్కులను అందించారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు జగన్నాథరాజు, ఎస్‌కే ఖాజావలి, శ్రీను, లక్ష్మణ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఆస్పత్రి భవనం ప్రారంభమెప్పుడో?

- పనులు పూర్తయినా ప్రారంభంకాని భవనం
- తాత్కాలిక భవనంలో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మల్హర్: గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పల్లె దవాఖాన (సబ్‌సెంటర్) కేంద్రాలను నిర్మించింది. ఇందులో భాగంగా మండలంలోని ఎడ్లపల్లి సబ్ సెంటర్‌ను 2019 సంవత్సరంలో రూ.25 లక్షలతో శంకుస్థాపన చేశారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులను స్లాబ్ వరకు నిర్మించి వదిలేశారు. అనంతరం 2024 సంవత్సరంలో మరో కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించి పనులు పూర్తి చేయించారు. అలాగే మండలంలో 8 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు ఉండగా రుద్రారం, అన్సాన్‌పల్లి, పెద్దతూండ్ల గ్రామాల్లో సబ్ సెంటర్లకు సొంత భవనాలు ఉన్నాయి. వల్లెకుంట, ఎడ్లపల్లి (మోడల్ స్కూల్‌లోని పాత భవనం), మల్లారం గ్రామాల్లో సెంటర్లు గ్రామ పంచాయతీ భవనాల్లో కొనసాగుతున్నాయి. అలాగే తాడిచర్ల-1, తాడిచర్ల-2 అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. ఎడ్లపల్లి సబ్ సెంటర్ చిన్న చిన్న పనులు కరెంట్, నీటి వసతి మినహ దాదాపు పనులు పూర్తయ్యాయి. పనులు పూర్తయి చాలా రోజులు గడిచినప్పటికీ దవాఖాన ప్రారంభానికి నోచుకోవడం లేదు. దీంతో గ్రామంలో వైద్య సేవలకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి భవనాన్ని అందుబాటులోకి తీసుకరావాలని ప్రజలు కోరుతున్నారు.



నిర్మాణం పూర్తయిన ఎడ్లపల్లి సబ్ సెంటర్ భవనం

ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లాం..



ఎడ్లపల్లి సబ్ సెంటర్ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. భవనం ప్రారంభం విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే ప్రారంభిస్తాం. భవనంలో పెండింగ్‌లో ఉన్న కరెంట్, నీటి వసతి పనులు కూడా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లాం.

- వినయ్, వైద్యాధికారి, మల్హర్

ఇసుక తరలిస్తున్న లారీల స్వాధీనం

గోవిందరావుపేట: నకిలీ పత్రాలతో ఇసుకని తరలిస్తున్న రెండు లారీలను పస్రా అటవీ చెక్ పోస్ట్ వద్ద అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. మంగళవారం జాతీయ రహదారి 163 పై వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో ఫేక్ వే బిల్లు జనరేట్ చేసుకొని హైదరాబాద్‌కు వెళ్తుండగా రెండు లారీలు పట్టుకొని, కేసు నమోదు చేసి రేంజ్ ఆఫీస్‌కు తరలించినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ భాస్కర్ తెలిపారు. రెండు లారీల్లో ఉన్న ఇసుక విలువ సుమారు రూ.3లక్షల 86 వేల వరకు ఉంటుందని తెలిపారు. ఈ తనిఖీలో ఫారెస్ట్ బీట్ అధికారులు, క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు భరోసా కల్పించాలి

ఏటూరునాగారం: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేస్తున్న కార్మికులకు పూర్తి భరోసా కల్పించాలని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలల వసతి గృహంలో ఏటూరునాగారం, మంగపేట మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలో వంట కార్మికులకు పనిచేస్తున్న వారితో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. గత 23 సంవత్సరాలుగా వంట బిల్లులు, కోడిగుడ్ల బిల్లులు, వేతనాలు, నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమై న భోజనాలు అందిస్తున్న వంట కార్మికులను తొలగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వంట కార్మికుల బతుకులు తెలిసిన మంత్రి సీతక్క ఎవరినీ తొలగించకుండా వారికి భరోసా కల్పించాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు పోరెడ్డి ప్రమీల, సహాయ కా ర్యదర్శి గడ్డం భారతి, పుష్ప, లక్ష్మి ఉన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్

ములుగు రూరల్: యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా నార్కొటిక్ సీఐ శ్రీకాంత్ అన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కొప్పుల మల్లేషం ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు గంజాయి మహమ్మారికి దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్ అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని చెప్పారు. మాదక ద్రవ్యాల నివారణతో సమాజ అభివృద్ధి, సంపూర్ణ ఆరోగ్యం, యువతకు భద్రమైన భవిష్యత్ ఉంటుందని తెలిపారు. 1985లో అమలులోకి వచ్చిన నార్కొటిక్ డ్రగ్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం ప్రకారం డ్రగ్స్ వినియోగం, రవాణాపై కఠిన శిక్షలు విధించనున్నట్లు తెలిపారు. కళాశాల యాంటీడ్రగ్ కమిటీ కన్వీనర్ అనిల్‌కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బాలయ్య ఉన్నారు.



మాట్లాడుతున్న శ్రీకాంత్